సత్రశాలలో హోరాహోరీగా ఎడ్ల బలప్రదర్శన

సత్రశాల (రెంటచింతల): మహాశివరాత్రి సందర్భంగా సత్రశాలలో వేంచేసిన శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికారునస్వామి దేవస్థానం సమీపంలో నున్న శివభక్త కుంటి మల్లారెడ్డి అన్నదాన సత్రంలో ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు ప్రదర్శన పోటీలలో భాగంగా సోమవారం నిర్వహించిన నాలుగు పండ్ల సైజ్ విభాగం పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీలలో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోటపాలెం గ్రామానికి చెందిన రామినేని రత్తయ్య చౌదరి, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందన గ్రామానికి చెందిన సంపటం వీరబ్రహ్మం నాయుడు ఉమ్మడి గిత్తలు 4,200 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతి రూ.30 వేలను అందుకున్నాయి.

పల్నాడు జిల్లా నర్సరావుపేట మండలం దొండపాడు గ్రామానికి చెందిన యర్రం రాజశేఖర్, యశ్వంత్ ఎడ్లు 4,015.10 అడుగుల దూరం లాగి రెండవ బహుమతి రూ.25 వేలను దక్కించుకున్నాయి. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం గాజులపాలెం గ్రామానికి చెందిన ఒంగోలు యశ్వంత్ నాయుడు, సతీష్ నాయుడు ఎడ్లు 3,300 అడుగుల దూరంలాగి 3వ బహుమతి రూ.20 వేలను అందుకున్నాయి. ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం గంగన్న పాలెం గ్రామానికి చెందిన ఉమ్మారెడ్డి శ్రీవల్లి గిత్తలు 3,188.8 అడుగుల దూరం లాగి 4వ బహుమతి రూ.15 వేలను పొందాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం వెన్నాదేవి గ్రామానికి చెందిన పొలడుగు నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా మాచవరం మండలం శ్రీ రుక్మిణీపురం గ్రామానికి చెందిన మారబోయిన సాయి మణికంత యాదవ్ కంబైండ్ ఎడ్లు 3,081 అడుగుల దూరం లాగి 5వ బహుమతి రూ.10 వేలను గెలుచుకున్నాయి. పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం చాగంటివారి పాలెం గ్రామానికి చెందిన తోలుసూరి శ్రీరామ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ గిత్తలు 3,049.2 అడుగులు లాగి 6వ బహుమతి రూ.8 వేలను దక్కించుకున్నాయి. మొత్తం ఈ విభాగంలో 9 జతల ఎడ్లు పోటీలలో పాల్గొన్నాయి. కమిటీ సభ్యులు పులి ఓబుల్ రెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, పత్తి కోటిరెడ్డి, గోగుల వెంకటేశ్వరరెడ్డి, ఆరికట్ల కాశిరెడ్డి, చింతా శివారెడ్డి, గాదె వీరారెడ్డి, సిద్దవటం శివారెడ్డి, లింగిరెడ్డి కోటిరెడ్డి పర్యవేక్షించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, పేరం వెంకటరామిరెడ్డి, శీలం మల్లారెడ్డి, గానుగపెంట శ్రీనివాసరెడ్డి, గానేగపెంట మణికంఠారెడ్డి, గాదె బ్రహ్మారెడ్డి, చెన్నారెడ్డి విజేతలైన ఎడ్ల యజమానులకు వరుసగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ మద్దిరాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షులు పశర్లపాడు బ్రహ్మారెడ్డి, వెన్నా వెంకటేశ్వర్‌రెడ్డి, నెవలి సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాలుగు పండ్ల విభాగంలో ప్రథమ బహుమతిని గెలుపొందిన ఎడ్ల జత

నేడే నిత్యసహాయమాత దేవాలయ ప్రతిష్ట

మాచర్ల: పట్టణంలోని కేసీపీ అతిథి గృహానికి వెళ్లే ప్రాంతంలో వేంచేసి ఉన్న నిత్యసహాయ మాత నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించటానికి సర్వం సిద్ధం చేశారు. ఏడాదిగా రెవరెండ్ ఫాదర్ కొమ్మారెడ్డి రఫేల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలాండ్ దేశంలోని మరియమాత బసిలికా మోడల్‌లో రూ.3 కోట్లతో నిత్య సహాయమాత నూతన దేవాలయాన్ని నిర్మించారు. గుంటూరు పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ చిన్నాబత్తిని భాగ్యయ్య ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవం నిర్వహించి సమష్టి దివ్యబలి పూజను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆర్‌సీఎం ఎలిమెంటరీ స్కూల్ నుంచి భారీస్థాయిలో ఊరేగింపు జరిపి ఉదయం 9.30 గంటలకు దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని రెవరెండ్ ఫాదర్ కొమ్మారెడ్డి రఫేల్ రెడ్డి చెప్పారు. ఉదయం 10 గంటలకు నిత్యసహాయమాత మహోత్సవ సమష్టి దివ్య బలిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ఊరేగింపు, ఒత్తుల సమర్పణ, నిత్యసహాయమాత రథోత్సవ కార్యక్రమాన్ని జరుపుతారు. ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి గుంటూరు పీఠాధిపతులు, వివిధ ప్రాంతాల నుంచి 25 మంది ఆశ్రమ చర్చి ఫాదర్లు హాజరై కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన తెలిపారు. 1965లో ఆగస్టు 15వ తేదీన మోక్షారోహణ పండుగ సందర్భంగా మాచర్ల పట్టణంలో అప్పటి మోస్ట్ రెవరెండ్ ఇగ్నేషియస్ పీఠాధిపతులచే నిత్య సహాయమాత దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వివిధ రకాలుగా అభివృద్ధి చెందిన ఈ నిత్యసహాయ మాత దేవాలయం కోట్ల రూపాయలతో నేడు వార్షికోత్సవం సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు క్యాథలికులు, మఠకన్యలు, దేవాలయ పెద్దలు తెలిపారు.



ప్రతిష్టకు ముస్తాబైన నిత్యసహాయ మాత చర్చి

నేడు సత్రశాలకు ప్రభుత్వ విప్ పీఆర్కే

సత్రశాల(రెంటచింతల): సత్రశాలలోని శివభక్త కుంటి మల్లారెడ్డి అన్నదాన సత్రంలో మహాశివ రాత్రి తిరునాళ్ళ సందర్భంగా మంగళవారం నిర్వహించనున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల సీనియర్ విభాగం బండలాగుడు ప్రదర్శన పోటీలను ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) ప్రారంభించనున్నట్లు అన్నదాన సత్రం అధ్యక్షులు, కమిటీ సభ్యులు పులి ఓబుల్‌రెడ్డి సోమవారం తెలిపారు. సీనియర్స్ విభాగంలో పోటీల నిర్ణీత సమయం 25 నిమిషాలు అని, ఈ ఎడ్ల పోటీలను తిలకించేందుకు అనేక ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్న రైతు సోదరులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. సమావేశంలో కమిటీ సభ్యులు రెడ్ల సత్రం ట్రెజరర్ నెవలి సీతారామి రెడ్డి, పత్తి కోటిరెడ్డి, యర్రెద్దుల శ్రీనివాసరెడ్డి, గోగుల వెంకటేశ్వరరెడ్డి, ఆరికట్ల కాశిరెడ్డి, లింగిరెడ్డి కోటిరెడ్డి, చింతా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

పిడుగురాళ్ల: పట్టణంలోని 31వ వార్డులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు సోమవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని వల్లెల గార్డెన్ సమావేశ మందిరంలో గృహసారథులు, సచివాలయ ఇన్‌చార్జులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి హాజరు కానున్నట్లు వెల్లడించారు.

నేడు స్వాతంత్ర్య సమర యోధుని సంస్మరణ సభ

మాచర్ల: పట్టణంలోని రింగ్‌రోడ్డు సెంటర్‌లో నివాసముంటూ ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజికవేత్త కర్పూరపు కోటయ్య సంస్మరణ సభను శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించనున్నట్లు బీసీ సంఘ నాయకులు తెలిపారు. మంగళవారం నిర్వహించే ఈ సభకు కర్పూరపు కోటయ్య అభిమానులు, బీసీ సంఘ నాయకులు హాజరై జయప్రదం చేసి ఆయనకు నివాళులర్పించాలని వారు కోరారు.

ఉత్సాహంగా 'వనిత' కార్క్‌బాల్ క్రికెట్ టోర్నీ



పిడుగురాళ్ల: పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో వనిత వార పత్రిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్క్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను రెండోరోజు సోమవారం పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జున రావు ప్రారంభించారు. రెండో రోజు భార్గవ్ సీసీ–భారత్ సీసీ మధ్య మొదటి మ్యాచ్ నిర్వహించగా భార్గవ్ సీసీ గెలుపొందింది. రెండో మ్యాచ్ మున్నా సీసీ–గణేష్ సీసీ మధ్య జరగగా గణేష్ సీసీ గెలుపొందింది. మూడో మ్యాచ్ గుత్తికొండ సీసీ–వివేకానంద సీసీ మధ్య జరగ్గా వివేకానంద సీసీ విజయం సాధించింది.

అయ్యప్పనగర్ సర్పంచ్‌గా సైదమ్మ



పిడుగురాళ్లరూరల్: అయ్యప్పనగర్ సర్పంచ్‌గా బండి సైదమ్మ తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని ఎంపీడీఓ కాశయ్య చేతుల మీదుగా సర్పంచ్ బండి సైదమ్మ తిరుపతిరెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా బండి సైదమ్మ మాట్లాడుతూ అయ్యప్పనగర్ అభివృద్ధిలో తాను ఎప్పుడూ భాగస్వామిగానే ఉంటానని, తన పదవీ కాలంలో అయ్యప్పనగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, అయ్యప్పనగర్ ఎంపీటీసీ గొట్టిముక్కల మట్టారెడ్డి, గ్రామ ఇన్‌చార్జి గోగిరెడ్డి పిచ్చిరెడ్డి, ముడేల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ నాయకులు కోడిరెక్క రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించండి

గురజాల : సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా ఈ అర్జీని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు ఫేస్ యాప్‌ను తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏలను వెంటనే ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, అలాగే వీఆర్‌ఏలకు ఉన్న అర్హతను బట్టి వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పత్రా పుల్లయ్య, షేక్ ఇస్మాయిల్, పి.దేవసహాయం, వై.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం రుద్రహోమం

వినుకొండ టౌన్: సర్వలోక కల్యాణార్థమై సామూహిక రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు హిమాలయ గురుజీ పేర్కొన్నారు. రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వినుకొండ శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో మహారుద్ర హోమం, మృత్యుంజయ హోమం పట్టణ శివారులోని విఠంరాజుపల్లి సాయి బృందావనం వద్ద సోమవారం నిర్వహించారు.

యువకుడిపై రాయితో దాడి

నరసరావుపేట టౌన్: స్వల్ప వివాద నేపథ్యంలో యువకుడిపై వ్యక్తి రాయితో దాడికి పాల్పడిన సంఘటన సోమవారం పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదచెరువుకు చెందిన ఆశి పై ఇస్లాంపేటకు చెందిన రఫి రాయితో దాడికి పాల్పడ్డాడు. సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని స్థానికులు ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈమేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రహంతుల్లా తెలిపారు.

మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేద్దాం

జెడ్పీ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి

రెంటచింతల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సత్రశాల వద్ద వేంచేసిన గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని సందర్శించే భక్తులకు సేవ చేసేందుకు సమష్టిగా కృషిచేద్దామని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం అధ్యక్షతన వివిధ శాఖాధికారులతో కలిసి నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. స్వామి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికీ శాంతి భద్రతలు, వైద్యఆరోగ్యం, రవాణా, విద్యుత్, పరిసరాల పరిశుభ్రత పరంగా ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించగలుగుతామన్నారు. వాహనాల పార్కింగ్ స్థలాన్ని సిద్ధం చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులు కృష్ణానదిలో స్నానాలు చేసే సమయంలో గజ ఈతగాళ్లను నియమించాలన్నారు. అన్నదాన సత్రాల నిర్వాహకులు అధికారులకు సహకరించాలన్నారు. భక్తుల దర్శనార్థం బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి తెలిపారు. సమావేశంలో జెట్టిపాలెం సర్పంచ్ దావులూరి ఉదయకుమారి రమేష్, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, ఎస్ఐ సయ్యద్ షమీర్ భాష, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, ఈవో గాదె రామిరెడ్డి, పార్టీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యుడు మోర్తల ఉమ, కార్యదర్శి బాలునాయక్, ఏపీ ట్రాన్స్‌కో ఏఈ షేక్ మస్తాన్‌వలి, ఆర్ఐ రాజారావు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి

క్షయ రోగులకు చేయూతనిద్దాం

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: క్షయ రోగులకు చేయూతనిద్దామని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి చెప్పారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో క్షయ రోగులకు ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌కి చెందిన నిక్షయమిత్రల ఆధ్వర్యంలో ఆహార బుట్టలను ఎంపీపీ చౌడేశ్వరి, సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య, మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ దత్తత తీసుకున్న ఒక్కొక్క రోగికి నెలకు రూ.700 చొప్పున ఆరు నెలలపాటు ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం అందించడానికి మొత్తం రూ.4,200 ఖర్చు అవుతుందని పేర్కొన్నారు. ఈమొత్తాన్ని మంచి మనసుతో ఇవ్వడానికి ముందుకు వచ్చిన వారిని నిక్షయమిత్ర అంటారని పేర్కొన్నారు. సర్పంచ్ పుష్పావతిరామయ్య మాట్లాడుతూ ఆసక్తి కలిగిన వారు నిక్షయమిత్రలుగా చేరి టీబీ రోగులకు సహాయం అందించాలని కోరారు. డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు వారాలపాటు దగ్గు, రోజూ సాయంత్రం పూట జ్వరం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే కళ్లె పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. టీబీ రోగులు ఆరోగ్యకరమైన పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులను తీసుకోవాలన్నారు. పొగాకు, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో మొత్తం 15 మందికి ఈ ఆహార బుట్టలను అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఐ.వెంకటేశ్వర్లు, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ ఎస్‌కే రేష్మా, హెల్త్ సూపర్‌వైజర్ కె.నాగరాజు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టీబీ రోగులకు ఆహార బుట్టలను అందజేస్తున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

టీబీ రోగులకు పౌష్టికాహారం

పిడుగురాళ్ల : పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, కరాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 61 మంది టీబీ రోగులకు సోమవారం నిక్షయమిత్రల ప్రోత్సాహంతో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సాతులూరి బాబు, డాక్టర్లు కె.ప్రభావతి, బాదం మణికంఠ, పి. సుచరిత, ఎస్ఎస్ చక్రవర్తి, వెంకట ప్రవీణ్‌రెడ్డి, టీబీ యూనిట్ సూపర్‌వైజర్ ఎస్.అరుణ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

పిడుగురాళ్ల/మాచవరం : సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరరావు పిడుగురాళ్ల, మాచవరంలోని పాఠశాలలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిడుగురాళ్లలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం రికార్డులనూ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి బోధించే ఉపాధ్యాయుల రికార్డులు, విద్యార్థుల డైరీలు, మార్కుల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశమై రాబోయే పదో తరగతి పరీక్షలలో ఎక్కువ మంది ఉత్తీర్ణులయ్యేలాగా చూడాలని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమై పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లింగాల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- మాచవరం జెడ్పీ స్కూల్‌ను సత్తెనపల్లి ఉప విద్యాశాఖాధికారి వి.వెంకటేశ్వరావు సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా నిర్మిస్తున్న భవన నిర్మాణాలను, తరగతి గదులను, స్టాకు రిజిస్టర్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల రికార్డులు, పాఠ్య ప్రణాళికలు, విద్యాబోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు సూచనలు, సలహాలు అందించారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం తాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పిడుగురాళ్ల పాఠశాలలో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు

బాలల హక్కులను పరిరక్షించాలి

నాదెండ్ల: బాలల హక్కుల పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పాటుపడాలని ఏపీ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ రైట్స్ డైరెక్టర్ బత్తుల పద్మావతి చెప్పారు. మండల కేంద్రమైన నాదెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ విద్యా, వైద్యరంగం బలోపేతానికి విశేష కృషి చేస్తున్నార న్నారు. బాలల అక్రమ రవాణా, చిన్నారులపై జరు గుతున్న వేధింపులను పెద్దలు, ఉపాధ్యాయు లు నివారించాలన్నారు. బడి మానేసిన చిన్నారులను తిరిగి బడిలో చేర్పించి వారు విద్యావంతులయ్యేలా ఉపాధ్యాయులు, సచివాలయ మహిళా పోలీసులు పనిచేయాలన్నారు. వారిహక్కుల పరిరక్షణకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం పాఠశాలలో అమలౌతున్న మధ్యాహ్న భోజన పథకం, టాయిలెట్స్, హాస్టల్‌లో ఉండే విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించారు. ఎంఈవో ఆంజనేయులు, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి శాంతకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

మాచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 125వ వార్షికోత్సవాల సందర్భంగా రామకృష్ణ సేవా సమితి నేతృత్వంలో జాగృతి సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. సోమవారం స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులకు స్వామి వివేకానంద చిత్ర పటాలను, ఆయన జీవిత చరిత్ర పుస్తకాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, స్కూల్ హెచ్ఎం ఉల్లారెడ్డి, సేవా సమితి సభ్యులు చిన లాలుసాహెబ్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ల నియామకం

మాచర్ల: వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా మాచర్ల నియోజకవర్గ కో–ఆర్డినేటర్‌గా పట్టణానికి చెందిన రణధీర్‌రెడ్డిని నియమించినట్లు సోషల్ మీడియా ప్రతినిధి మెట్టు రామకృష్ణారెడ్డి (ఆర్‌కే) సోమవారం తెలిపారు. నియోజకవర్గ కో–కన్వీనర్లుగా తోటకూర శంకర్, వెల్దుర్తి మండలానికి చెందిన దేసిరెడ్డి నాసరరెడ్డి, మరసపెంటకు చెందిన సుధాకర్‌నాయక్, మాచర్లకు చెందిన చల్లా వెంకటరెడ్డి నియమితులయ్యారని వివరించారు. వెల్దుర్తి మండల కో–ఆర్డినేటర్‌గా చింతా బాలమురళి, కో కన్వీనర్లుగా బి.రాజశేఖర్‌రెడ్డి, కేతావత్ చిన్న అంజినాయక్, ఎం.పాపారావు, ఇ.శ్రీనివాసరావు, ఎ.నాగిరెడ్డి నియమితులయ్యారని వెల్లడించారు. మాచర్ల మండల కో–ఆర్డినేటర్‌గా తిరుపతిరెడ్డి, కో–కన్వీనర్లుగా మహేష్‌యాదవ్, బత్తుల రత్నం, సీతారామ్‌నాయక్, సాయికృష్ణారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం నియామక పత్రాలను పంపినట్లు ఆర్‌కే వివరించారు.

నలుగురికి స్వల్పగాయాలు

దుర్గి: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద సోమవారం ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. మాచర్ల నుంచి దుర్గి వైపునకు వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు మార్జిన్ వైపు దూసుకెళ్ళింది. ట్రక్కుపై ఉన్న ఇటుకలు పడి నలుగురు కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి.

నేడు క్యాన్సర్‌పై అవగాహన సైకిల్ ర్యాలీ

రెంటచింతల: పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులతో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. క్యాన్సర్ వ్యాధి ఎలా వస్తుంది.. ఈ వ్యాధి వలన కలిగే నష్టాలు ఏమిటి.. క్యాన్సర్ నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో గ్రామస్తుల్లో చైతన్యం తీసుకురావడమే ప్రదర్శన ముఖ్య ఉద్దేశమన్నారు. ఉదయం 10.30 గంటలకు జరిగే ర్యాలీలో ఔత్సాహికులు ఎవరైనా పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

వైభవంగా సాయి మందిర వార్షికోత్సవం

నరసరావుపేట ఈస్ట్: సత్తెనపల్లిరోడ్డులోని షిరిడీ సాయిబాబా మందిరం 42వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా సోమవారం సాయినాధునికి నిర్వహించిన తొలిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు కాకడ హారతి, మంగళ స్నానం అనంతరం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలను సమర్పించి పూజలు జరిపారు.



సాయినాధునికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చైర్మన్ కొప్పుల సాంబయ్య చెప్పారు. 1వ వార్డులో సోమవారం చైర్మన్, కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య పర్యటించి ప్రజలతో మాట్లాడారు. 1వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారని, ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తామని చైర్మన్ సాంబయ్య చెప్పారు. 1వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కాసు ప్రత్యేక దృష్టి పెట్టారని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో కౌన్సిలర్ చాట్ల క్రాంతికుమార్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ బండ్ల ఏసుపాదం, నాయకులు కోమ్ము బుజ్జి, బండ్ల యాకోబు, అఖిల్, సాగర్, కోటయ్య, డేవిడ్, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.



నగర పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో పర్యటిస్తున్న చైర్మన్ సాంబయ్య, కమిషనర్ శ్రీవిద్య

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలి

నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ

గురజాల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ చెప్పారు. స్థానిక పెన్షనర్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాత్రి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో నగర పంచాయతీ పరిధిలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు కమిటీగా ఏర్పాటయ్యారు. అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాగులుమీరా, నాసర్‌సైదా, న్యాయవాది కత్తి చలమరాజు, మాలపాటి రత్నాకర్, కర్రా గిరిబాబు, బంకా జయనాన్‌కుమార్, వినుకొండ నవీన్, చల్లా కాశీబాబు, బండి రవి, కత్తి రవి తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

తల్లీబిడ్డ క్షేమం

దుర్గి: 108లో మహిళ ప్రసవించింది. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. ఈ ఘటన దుర్గి మండలం పోలేపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. పోలేపల్లి గ్రామానికి చెందిన కృపమ్మ పురిటినొప్పులతో బాధపడుతుండడంతో బంధువులు కారంపూడి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఈఎంటీ బత్తుల సురేష్‌బాబు, పైలెట్ జె.సుందర్ సింగ్‌నాయక్ అక్కడకు వెళ్లి కృపమ్మను అంబులెన్సు ఎక్కించారు. ఆమెకు నొప్పులు ఎక్కువ కావడంతో అందులోనే కాన్పు చేయించారు. కృపమ్మ రెండో కాన్పులో మగబిడ్డకు జన్మనిచ్చారు. కాన్పు చేయించిన వెంటనే దగ్గరలోని ముటుకూరు పీహెచ్‌సీకి ఆమెను, బిడ్డను తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.



ఘనంగా పుస్తకావిష్కరణ

నరసరావుపేట ఈస్ట్: శ్రీకోలవెన్ను రామకోటేశ్వర రావు సాహితీపీఠం ఆధ్వర్యంలో త్రిభాష పండితుడు డాక్టర్ కాసులనాటి నాగరాజశర్మ రచించిన త్రివేణి, మీనాక్షి పంచరత్నాలు పుస్తకాలను ఆవిష్కరణ నిర్వహించినట్లు సాహితీపీఠం సాహితీపీఠం ప్రధాన కార్యదర్శి ఇందిరా శాస్త్రి సోమవారం తెలిపారు. శ్రీనరసరావుపేట కళావేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో త్రిబాష లఘు కావ్యం త్రివేణి పుస్తకాన్ని సాహితీవేత్త డాక్టర్ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, మీనాక్షి పంచరత్నాలు పుస్తకాన్ని పి.వి.యస్.ఆర్.ప్రసాదరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాహితీపీఠం వ్యవస్థాపక కార్యదర్శి గంధం యాజ్ఞవల్క్యశర్మ, డాక్టర్ పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి, రత్నాకరం రాము, డాక్టర్ కె.వి.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం